ప్రజాశక్తి

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు

- ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటా
- పొలిటికల్ గవర్నెన్స్‌పై ప్రత్యేక దృష్టి
- బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు తొలి ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ జిల్లా సమగ్రాభివద్ధి చెందేలా చర్యలు తీసుకుంటానని ఆయన వెల్లడించారు. ప్రకాశం జిల్లా 39వ కలెక్టర్‌గా శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. తొలుత ఎన్ఎస్‌పి అతిథి గృహానికి చేరుకున్న కలెక్టర్ రాజాబాబుకు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఒ బి.చిన ఓబులేసు,ఒంగోలు, కనిగిరి ఆర్‌డిఒలు కె.లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్రకాశం భవనం చేరుకున్న కలెక్టర్‌కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల ఆశీర్వచనాల మధ్య కలెక్టర్‌గా రాజాబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు

బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబ

జిల్లాలోని ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పొలిటికల్ గవర్నెన్స్ పై ప్రత్యేక దష్టి పెడతానని తెలిపారు. పరిష్కారం కాని సమస్య అంటూ ఏదీ ఉండదని, ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు.

శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.రాజా బాబుకు జిల్లా అధికారులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదత్ త్రివినాగ్, ▶ 2లో

ప్రభుత్వ పథకాల అమలుకు కృషి

- ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తాం
- బాధ్యతలు స్వీకరించిన బాపట్ల

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్‌గా వినోద్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. రాష్టప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లా కలెక్టర్‌గా తాను బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. అంతకు ముందు అనంతపురం జిల్లాలో 18 నెలల పాటు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు కావాల్సిన ప్రతి సౌకర్యాన్ని అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ లోని సమావేశం హాల్స్, రెవెన్యూ శాఖ పరిధిలో పలు విభాగాలు, సిపిఒ,ఎన్ఐసి, ల్యాండ్ అండ్

బాధ్యతలు స్వీకరిస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ రాజాబాబ

రికార్డ్స్,ఆర్‌డిఒ కార్యాలయం, కలెక్టరేట్ ఆవరణలోని పరిసరాలు పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తొలుత కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్‌కు జిల్లా రెవెన్యూ అధికారి, ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఎఒ మల్లికార్జునరావు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసి బొకేలు అందజేశారు. జిల్లాకలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్‌ను బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ, మద్దులూరి మాలకొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేశారు.

బాపట్ల జిల్లా ఎస్‌పిగా ఉమామహేశ్వర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఎస్‌పి తుషార్ డూడి చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. సిఐడి విభాగంలో ఎస్‌పిగా విధులు నిర్వహిస్తున్న బి.ఉమామహేశ్వర్‌ను బాపట్ల జిల్లాకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మూడో ఎస్‌పిగా బి. ఉమామహేశ్వర్ బాధ్యతలు స్వీకరించ^నున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గురజాల, కడప జిల్లాలోని కడప సబ్

బాపట్ల జిల్లా ఎస్‌పి ఉమామమేశ్వర్

డివిజన్లలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అదిలాబాద్ పట్టణంలో ఉమామహేశ్వర్ డిఎస్‌పి విధులు నిర్వహించారు. అనంతరం అడిషనల్ ఎస్‌పిగా ఉద్యోగోన్నతి పొంది అదిలాబాద్, వరంగల్ అర్బన్ జిల్లాలలో విధులు నిర్వర్తించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాడర్‌లో ఎస్‌పిగా ఉద్యోగోన్నతి పొంది ఇంటెలిజెన్స్, విజిలెన్స్, సిఐడి విభాగాల్లో బాధ్యతలు నిర్వహించారు.

ప్రకాశం జిల్లా ఎస్‌పిగా హర్షవర్ధన్ రాజు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లా నూతన ఎస్‌పిగా హర్షవర్ధన్ రాజు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఐపిఎస్ అధికారులను బదిలీ చేసింది. అందులో భాగంగా ప్రస్తుతం తిరుపతి జిల్లా ఎస్‌పిగా పని చేస్తున్న హర్షవర్ధన్ రాజును ప్రకాశం జిల్లా ఎస్‌పిగా నియమించింది. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్‌పిగా పని చేసిన ఎఆర్. దామోదర్ విజయనగరం జిల్లా ఎస్‌పిగా బదిలీ అయ్యారు..

ప్రకాశం జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

బంగాళాఖాతంలో అల్పపీడనం

- ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం
- వర్షాల కోసం రైతుల ఎదురు చూపులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీంతో శనివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. వాతావరణం ఉదయం నుంచీ మేఘావృతంగా ఉంది. నల్లగా మబ్బులు పట్టాయి. మధ్యాహ్నం నుంచి జల్లులు పడ్డాయి. ఎండల తీవ్రతతో తల్లడిల్లు తోన్న జనానికి ఊరట కలిగింది.ప్రస్తుతం రైతులకూ వర్షాలు అవసరం ఉంది. వర్షాల కోసం రైతులూ ఎదురుచూస్తున్నారు.ెండు నెలలుగా సరైన వర్షాలు కురవలేదు. ఖరీఫ్

దాదాపుగా చేజారింది. మొదట్లో వర్షాలు కురిశాయి. తర్వాత రెండు నెలలు పంటలకు సరిపడా వాన లేదు. దీంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయాయి. ఖరీఫ్‌సాగు కూడా ప్రశ్నార్థకంగా మారింది. 44 శాతం విస్తీర్ణంలోనే వివిధ పంటలు సాగయ్యాయి. ఖరీఫ్ నుంచి రైతులకు వచ్చిందేమీలేదు. కోట్లాదిరూపాయల నష్టం జరిగింది. ఉత్పత్తుల రూపేణా భారీ దెబ్బ తగిలింది. ఇపుడు రబీ రానే వచ్చింది.రైతులు కూడా వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. నాట్లు, విత్తనాలు సాగు చేయడానికి వర్షం కీలకం. రైతులు ▶ 2లో

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-తర్లుపాడు

అప్పుల బాధ భరించలేక ఓ రైతు ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని పోతలపాడు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి రాచకొండ కాశయ్య(42) అనే రైతు తనకున్న ఎనిమిది ఎకరాల పొలంలో మూడు ఎకరాల్లో మిర్చి, ఐదు ఎకరాల్లో పొగాకు పంట సాగు చేశాడు. పొగాకు,మిర్చి పంటలకు గిట్టుబాటు ధర లేక పోవడం, గత ఏడాది పెట్టుబడులు అప్పులు కలిపి దాదాపు రూ.15,00,000 లక్షల మేర అప్పుల పాలయ్యాడు. ఐదు ఎకరాలు పొగాకు పంట వేశాడు. పంటలు దెబ్బతిన్నాయి. అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర లభించలేదు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపంతో గ్రామ శివారులో రాత్రి పురుగుమందు తాగాడు. అనంతరం ఇంటికి వచ్చి తాను పురుగు మందు తాగినట్లు కుటుంబసభ్యులక తెలిపారు. వారు వెంటనేకాశయ్యను ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ

మృతుడు కాశయ్య

చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మానాయుడు తెలిపారు.

ఎస్సీ, బీసీ హాస్టళ్ల విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక ఎస్సీ, బీసీ హాస్టళ్ల విద్యార్థులకు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి సుధామణి, వైద్య సిబ్బంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఫీవర్, వైరల్ ఫీవర్ తదితర వ్యాధులకు సంబంధించి విద్యార్థులకు పరీక్షలు చేశారు. 37 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. తదుపరి విద్యార్థులకు సంబంధించి ఆహారాన్ని పరీక్ష చేశారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురుంచి మెడికల్ ఆఫీసర్ సుధామణి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ వీరమ్మ, వైద్య సిబ్బంది, ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.23.75 లక్షలతో మ్యాజిక్ డ్రైన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-రాచర్ల

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన మ్యాజిక్ డ్రైన్స్ ప్రకాశం జిల్లాలో మొదటగా ఆరు గ్రామ పంచాయతీలకు మంజూరయ్యాయి. శనివారం రాచర్ల మండలం గౌతవరం గ్రామంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభం చేశారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి గ్రామ ప్రజలు, నాయకులు, అధికార యంత్రాంగం పూలమాల, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కటికే యోగానంద్, జిల్లా ఏపీడీ ఎస్ భాస్కర్‌రావు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవన్‌రెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, అధికారులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

ఎదురు చూస్తున్నారు. అల్పపీడనాలు వస్తేనే వర్షాలు కురుస్తున్నాయి. సాధారణంగా వర్షం కురవడం లేదు. ప్రస్తుతం ఈ అల్పపీడనం ఉత్తర ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా ప్రాంతంలో కేంద్రీకృతమైంది. దీని వల్ల రాగల రెండు రోజుల్లో కోస్తా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ సమాచారం ఇచ్చింది. ఇక అల్పపీడనంపై ప్రభుత్వం అప్రమత్తమైంది.

దీని ప్రభావం తీవ్రంగానే ఉంటుందా? లేక వర్షాలతోనే సరిపెడుతుందా అనేదీ చూడాలి. శనివారం సాయంత్రం వరకూ వాతావరణ మేఘావృతమై ఉంది. పలుచోట్ల జల్లులు ప్రారంభ మయ్యాయి. తుఫాను వాతావరణం స్పష్టంగా కనిపించింది.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి వై.గోపీచంద్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ బి.రవి, డిఆర్‌డిఎ పీడీ నారాయణ, డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్, డిఎస్ఒ ఎస్.పద్మశ్రీ, పంచాయతీరాజ్ ఎస్ఇ అశోక్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, సాంఘిక సంక్షేమ ఉప సంచాలకులు ఎం.లక్ష్మానాయక్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఐసిడిఎస్ పీడీ సువర్ణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ సువార్త, జిల్లా గనులు, భూగర్భ జల శాఖ డిడి టి.రాజశేఖర్, డిఇఒ ఏ.కిరణ్‌కుమార్, డిఎం,హెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఎఒ రవికుమార్, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్, తహశీల్దార్లు, వివిధ యూనియన్ల నాయకులు ఉన్నారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No: 242/2024

బ్యాంక్ ఆఫ్ బరోడా అద్దంకి బ్రాంచ్ మేనేజర్.. వాది

మరియు

కరనాటి వెంకటసుబ్బయ్య మరియు కొందరు ...... ప్రతివాదులు

To

కరనాటి నాగభూషణం **(D3)**
S/o వెంకటసుబ్బయ్య
R/o D. No:7-15/B
మేదరమెట్ల గ్రామం, కొరిశపాడు మండలం,
బాపట్ల జిల్లా.

పై నంబరు దావా తాలూకా ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపను చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 26-09-2025న ఉదయం 10.30ని.ల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో దావాని మీకు పరోక్షంగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 26-09-2025

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 115/2025

ఇన్

ఓ.ఎస్. 87/2016

జమ్మిగుంపుల వెంకట శివక్రిష్ణ ....ప్రపోజ్డ్ పార్టీ

వర్సెస్

1) జమ్మిగుంపుల రామయ్య (చనిపోయారు)
2) జమ్మిగుంపుల పిచ్చయ్య,
చనిపోయినందున వారసులు.......... రెస్పాండెంట్స్

టు,

ఆర్-7). జమ్మిగుంపుల పెద్ద నాగయ్య,
తండ్రి: రామయ్య
ఆర్-8). జమ్మిగుంపుల చిన్న నాగయ్య,
తండ్రి: రామయ్య
ఆర్-9). జమ్మిగుంపుల సుబ్బమ్మ,
భర్త: కోటయ్య
ఆర్-10). అయినేని ఆదినారాయణమ్మ,
భర్త: వెంకటేశ్వర్లు
అందరి నివాసం : జమ్మిదోర్నాల గ్రామం,
పెద్దదోర్నాల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. 115/2025 ప్రపోజ్డ్ పార్టీ 3వ వాదిగా పై కేసులో చేర్చుటకు పిటీషను దాఖలు చేయగా, కోర్టు వారు మీకు నోటీసులు ఎన్నిసార్లు జారీ చేసిననూ ముట్టని కారణం చేత పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున తేదీ: 19-09-025న ఉదయం 10:30 గంటలకు మీరు పై కోర్టులో స్వయముగా కానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 19-09-2025

ఇ.శారద,
అడ్వకేట్, మార్కాపురం.

పోలీసులకు హెల్మెట్లు పంపిణీ

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు సర్కిల్ పరిధిలోని మూడు మండలాల పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి హెల్మెట్లు, వాటర్ బాటిల్స్, టోపీలు పంపిణీ చేశారు. పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణమండపంలో శనివారం అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని హెల్మెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఎల్లప్పుడు సేవా కార్యక్రమాలలో ముందుండే అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు, కొమరోలు మండల టీడీపీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్‌ని అభినందించారు. ముందుగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి గిద్దలూరు సర్కిల్ పోలీసులు, అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు శాలువా, పూల బొకేలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, కంభం సీఐ కొమర మల్లికార్జున, గిద్దలూరు ఎస్ఐ శివ నాంచారయ్య, ఏఎస్ఐ షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No: 108/2024

మాదాల అనంతలక్ష్మి ..... వాది

మరియు

పెంట్యాల భారతి మరియు కొందరు .. ప్రతివాదులు

To

మద్దినేని కిరణ్ బాబు
S/o భాస్కర రావు
R/o D. No: 7-228-4-7, 8th లైన్
సుజాతనగర్, కర్నూలు రోడ్డు, ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా.

పై నంబరు దావా తాలూకా ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపను చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 16-09-2025న ఉదయం 10.30ని.ల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో దావాని మీకు పరోక్షంగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 16-09-2025

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No: 242/2024

బ్యాంక్ ఆఫ్ బరోడా అద్దంకి బ్రాంచ్ మేనేజర్.. వాది

మరియు

కరనాటి వెంకటసుబ్బయ్య మరియు కొందరు ... ప్రతివాదులు

To

దేవినేని కోటేశ్వరరావు **(D4)**
S/o లక్ష్మయ్య, R/o ఉమామహేశ్వరపురం,
ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా.

పైనంబరు దావా తాలూకా ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపను చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 26-09-2025న ఉదయం 10.30 ని.ల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో దావాని మీకుపరోక్షంగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 26-09-2025

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

నోటీసు

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, మార్కాపురం

OS.No.28/2023

ఏలూరి లక్ష్మమ్మ ..... వాది

మరియు

ఏలూరి శిల్ప ఇంకా 11 మంది ......ప్రతివాదులు

వరకు:-
కోకంటి నాగ శిరీష,
D/o. బాలయ్య, **(8వ ప్రతివాది)**
W/o. చిట్ల లక్ష్మి కాంత్,
శ్రీకన్యకా పరమేశ్వరి వారి వీధి,
పొదిలి పట్టణము, పొదిలి మండలము,
ప్రకాశం జిల్లా

పై తెలుపబడిన దావాలో 8వ ప్రతివాది అయిన తమరికి పలుమార్లు శ్రీ కోర్టు వారు ఈ దావా నందు. నోటీసులు పంపియున్నారు. కాని సదరు నోటీసులు మీకు జారీ కానందున ఈ దావా నందు వాయిదా నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచుటకు శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన పేర్కొన్న 8వ ప్రతివాది అయిన మీరు ఈపేపరు ప్రకటనను పైనెంబర్ దావా నోటీసుగా భావించి 28.10.2025వ తేదిన ఉదయం గం.10.30 నిమిషాలకు మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి మార్కాపురం వారి కోర్టులో మీరు స్వయముగా గాని, లేదా తమ వకీలు ద్వారా కాని, హాజరై మీ సంజాయిషీని, వాదనను తెలియపరచ వలెను, లేని యెడల మీపరోక్షముగా పైనంబరు దావా తీర్మానింపబడును.

(మహారాజశ్రీ 6 వ అదనపు జిల్లా జడ్జి మార్కాపురం కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు

పిట్టల లక్ష్మయ్య,
వై.వెంకటేశ్వర రెడ్డి,
బి.నాగేశ్వర రావు,
పిట్టల శ్రీ హరికిషన్,
పి.పార్వతి,
న్యాయవాదులు, ఒంగోలు
సెల్ నెంబర్ 9848835099

మహరాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 131/2017

ఎక్కల శ్రీనివాస ఆంజనేయ గుప్త వగైరాలు..వాదులు

Vs

కొత్తూరి శంకరరావు మరియు ఇతరులు ....ప్రతివాదులు

To

D7). షేక్ ఖాలేబాబు, తండ్రి దరియా సాహెబ్,
పమిడిపాడు గ్రామము, కోరిశపాడు మండలము,
బాపట్ల జిల్లా. **(7వ ప్రతివాది)**

పై నెంబరు దావాను వాది దావా పరిహరములు పొందు నిమిత్తం దాఖలు చేసి వున్నారు. దావాలో 7వ ప్రతివాది అయిన మీరు ఇందును గురించి మీకు కోర్టు ద్వారా ఎన్ని సార్లు దావా నోటీసులు మరియు I. A. No. 1546/2017 న Order 39 Rule 1 and 2 Sections 94 and 151 C.P.C ప్రకారం దాఖలు చేసిన టెంపరరి ఇంజక్షన్ పిటిషనులో రెస్పాండెంటు నెం.7 గా చూపబడిన మీకు ఈ విషయమై కూడా ఎన్ని సార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు దావా సమనులు మరియు పై నెంబరు పిటిషనులో 7వ రెస్పాండెంటుగా చూపబడిన 7వ ప్రతివాది అయిన మీకు సదరు పిటిషన్ నందు నోటీసులు జారి చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చివున్నారు. ఇందు నిమిత్తము అయి నీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల తేది.15.10.2025న ఉదయం గం.10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందుమూలముగా తెలియ చేయడమైనది.

వాయిదా తేది: 15-10-2025

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి,
తేది:14-09-2025 **ఇట్లు**

P. L.N. ప్రసాద్, B.A.B.L.,
అడ్వకేట్,అద్దంకి. బాపట్ల జిల్లా.
సెల్ నెం:98480 80806

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.30/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT

AND

MRS.K.MANEESHA AND OTHERS ...OPPONENTS

TO

OPPONENT NO.4: MRS.ANDRAJU MOUNIKA SRI, W/O.NAIDU RAMESH, A/A.31 YEARS, W/AS. SEC. GR. TEACHER, SPL.MUNICIPAL ELE. SCHOOL, DEGGUMALLIVARI PALEM, CHIRALA ROAD, BAPATLA DIST. R/O. D.NO.10-5-22/B, KOTRAVARI STREET, NEAR RAMALAYAM, GUNTUR ROAD, BAPATLA.

OPPONENT NO.5. MR.DONTHAGANI VENUGOPALA RAO, S/O.D.SUSEELA RAO, A/A.49 YEARS, OCC: PROP. M/S. DSR SEA FOODS, NIZAMPATNAM ROAD, OPP;GOVT.DEGREE COLLEGE, REPALLE. R/O.D.NO.10-30-108, NEAR TELEPHONE EXCHANGE, MPL.OFFICE Opp. ROAD, REPALLE.

Please take notice that the above dispute is filed against Opponent Nos.4 and 5 of you and 4 others for recovery of Rs.8,80,808/- (Rupees EIGHT LAKHS EIGHTY THOUSAND EIGHT HUNDRED AND EIGHT ONLY) and the same is posted to 20-09-2025 for the appearance of you i.e., Opponent Nos.4 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

నోటీసు

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, మార్కాపురం

I.A.No. 784/2023
and
I.A.No.785/2023
in
O.S.No.28/2023

ఏలూరి లక్ష్మమ్మ .... వాది

మరియు

ఏలూరి శిల్ప ఇంకా 11 మంది ......ప్రతివాదులు

వరకు:-
కోకంటి నాగ శిరీష,
D/o. బాలయ్య, **(8వ ప్రతివాది)**
W/o. చిట్ల లక్ష్మికాంత్, శ్రీకన్యకా పరమేశ్వరి వారి వీధి, పొదిలి పట్టణము, పొదిలి మండలము,
ప్రకాశం జిల్లా

పై తెలుపబడిన దావాలో దాఖలు చేసిన I.A.No.784/2023 and IA.No:785/2023 నంబరు గల పిటిషన్ లో 8వ రెస్పాన్ డెంట్ అయిన తమరికి పలుమార్లు శ్రీ కోర్టు వారు నోటిసులు పంపియున్నారు. కాని సదరు నోటిసులు మీకు జారీ కానందున, ఈ పిటిషన్ల తాలుకు వాయిదా నోటీసును పేపర్ ప్రకటన ద్వారా మీకు మరియు యావన్మందికి తెలియపరచుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన పేర్కొన్న 8వ రెస్పాన్ డెంట్ అయిన మీరు, ఈ పేపరు ప్రకటనను పై నెంబర్ పిటిషన్ల లో శ్రీకోర్టు వారి నోటీసు గా భావించి 28-10-2025వ తేదిన ఉదయం గం.10.30 నిమిషములకు మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి మార్కాపురం వారి కోర్టులో మీరు స్వయముగా గాని, లేదా తమ వకీలు ద్వారా కాని, హాజరై మీ సంజాయిషీని, వాదనను తెలియపరచ వలెను, లేని యెడల, మీ పరోక్షముగా పై నంబరు పిటిషన్లను శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి మార్కాపురం కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

ఇట్లు

పిట్టల లక్ష్మయ్య,
వై.వెంకటేశ్వర రెడ్డి,
బి.నాగేశ్వర రావు,
పిట్టల శ్రీ హరికిషన్,
పి.పార్వతి,
న్యాయవాదులు, ఒంగోలు
సెల్ నెంబర్ 9848835099

ప్రజాశక్తి
ఆదివారం 14 సెప్టెంబర్ 2025

అనుమానంతో భార్యను హతమార్చి..

గొంతు కోసుకొని భర్త ఆత్మహత్యాయత్నం

మర్రిపూడి మండలం రేగలగడ్డలో విషాదం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి-మర్రిపూడి

భార్యపై అనుమానంతో రోకలిబండతో తలపై మోది హత్య చేసి ఆపై భర్త కూడా గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మర్రిపూడి మండలం రేగలగడ్డ గ్రామంలో జరిగింది. ఎస్ఐ టి.రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మర్రిపూడి నారాయణ అతని భార్య జయమ్మ(45)పై అనుమానంతో శనివారం తెల్లవారుజామున ఆమె నిద్రిస్తుండగా రోకలి బండతో తలపై మోది కిరాతకంగా హత్య చేశాడు. ఆపై తాను కూడా గొంతు కోసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న మర్రిపూడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని 108లో పొదిలికి తరలించారు. మర్రిపూడి నారాయణ తన భార్యను చాలా కాలంగా అనుమానిస్తూ మనస్పర్థలతో గొడవ పడుతున్నారు. తన భార్య వివాహేతర సంబంధం కలిగి ఉందని అనుమానంతోనే రోకలి బండతో తలపై కొట్టాడు. దీంతో తల పగిలి అక్కడికక్కడ ఆమె మృతి చెందింది. అనంతరం తాను కత్తితో గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తెల్లవారుజామున వెంటనే ఇరుగుపొరుగు ఈ విషయం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు చేరుకొని నారాయణను గ్రామస్తుల సాయంతో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నారాయణను ప్రథమ చికిత్స అనంతరం గుంటూరు వైద్యశాలకు తరలించారు. వారికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మర్రిపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

లోక్ అదాలత్‌లో

పలు కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

దేశ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం శింగరాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్.వి.లీలా శ్యాంసుందరి మాట్లాడుతూ వివాదాలను పరస్పర సమ్మతితో పరిష్కరించుకునేందుకు ఇదొక సమర్థవంతమైన వేదిక అన్నారు. సంవత్సరం మొత్తం మీద నాలుగు సార్లు మాత్రమే జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా, త్వరితంగా, సులభంగా న్యాయం అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి బక్కముంతల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ పి.సంజీవరెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం మధ్యాహ్నం అల్పాహారం అందజేశారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలా శ్యాంసుందరి

దర్శి: కక్షిదారులు కేసులను రాజీ చేసుకుంటే రాజమార్గమని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శివశంకర్‌రెడ్డి అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా అద్దంకి జూనియర్ సివిల్ జడ్జి మరియు దర్శి ఇన్‌చార్జి న్యాయమూర్తి శ్రీ సీతతో కలిసి 301 కేసులు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పెట్టీ కేసులు 220, మద్యం కేసులు 59, క్రిమినల్ కేసులు 20, మరో మూడు కేసులు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.ప్రేమ్‌కుమార్, కార్యదర్శి నల్లసుబ్బారెడ్డి, న్యాయవాదులు పి.సురేష్, గడ్డి శ్రీనివాసులు, రామాంజనేయులు, శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు, కక్షదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు మొక్కలు నాటారు.

దర్శిలోమాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి శివశంకర్‌రెడ్డి

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి స్వామి

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో 13 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ ఇలా హామీలన్నీ ఏడాదిలోనే అమలు చేశామన్నారు. ఆటో డ్రైవర్లకి దసరా నాడు రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. జగన్ మట్టి ముంత ఇచ్చి రాగి చెంబు లాక్కునే రకం అన్నారు. సంక్షేమం పేరుతో జగన్ దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టంగుటూరు మండల అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్, ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం జయంతిబాబు, టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, జరుగుమల్లి మండలాధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు పాల్గొన్నారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధికి చికిత్స

ప్రజాశక్తి-కొత్తపట్నం

పశువుల్లో గర్భకోశ వ్యాధి నిర్ధారణ మరియు చికిత్సలు చేయడం జరిగిందని ఆచార్య ఎన్జీరంగా సర్వీస్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు నాదెండ్ల చంద్రశేఖర రావు అన్నారు. రాజుపాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం, రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర రావు మాట్లాడుతూ 25 పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ మరియు చికిత్సలు చేశామన్నారు. 42 పశువులకు సాధారణ వైద్య సేవలు, 800 గొర్రెలకు బలవర్ధక మందులు, 125 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. సంస్థ అధ్యక్షులు ఆళ్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నామినేని మోహనరావు, ప్రధాన కార్యదర్శి చెంచు శేషయ్య, సభ్యులు నాగినేని అవనేంద్రప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఒంగోలు ఎఫ్ఐఏసి కృష్ణ, త్రోవగుంట పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి.బసవ శంకర్రావు, ఒంగోలు మరియు కొత్తపట్నం మండల పశు వైద్యులు పాల్గొన్నారు.

టిడిపి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

వెంకటేశ్వర్లు

వాసుదేవరావు

ప్రజాశక్తి-కనిగిరి

టీడీపీ బీసీ సెల్ పట్టణ కమిటీని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షులుగా పెన్నా వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శిగా చింతలపూడి వాసు దేవరావులను నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో బీసీల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వీరి నియామకం పట్ల కనిగిరి పట్టణంలోని పలు బీసీ సంఘాల నాయకులు పల్లా మాలకొండలరావు, చెరుకూరు నరసింహారావు (బుజ్జి), చింతలపూడి తిరుపాలు, కాసుల శ్రీరాములు యాదవ్, గోబిశెట్టి బాల చెన్నారావు, చీరల నాగ యాదవ్, బొప్పరా సుబ్బారావు, పాలూరి సత్యం, గురు ప్రసాద్, పట్నం నరసింహులు, కొబ్బరి బోండాల సుబ్బారావు, పచ్చవ చంద్రశేఖర, చెరుకూరి మల్లికార్జున, చింతం కృష్ణ, చింతం కిరణ్, మాచేపల్లి రామయ్య, ఈదర రవికుమార్, ఆర్‌వి నారాయణతో పాటు పలువురు నాయకులు వారిని అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

మండలంలోని డిజి పేట జడ్పీహెచ్ఎస్‌లో లెక్కలు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గంజర పల్లి వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. వెంకటేశ్వర్లను గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జె.ప్రసాదరావు, మాజీ ఎంపీటీసీలు గోదాసు జయరాములు, మితికేల గురవయ్య, గ్రామస్తులు పావలి తిరుపతయ్య, ఊటుకూరి కృపారావు, బత్తుల మాలకొండయ్య, ఉర్లగంటి శ్రీనివాసులు, పావలి శ్రీహరి, ఆలూరి మల్లికార్జున, ఛీపి శ్రీనివాసులు, నన్నసాని మహాలక్ష్మయ్య, డాక్టర్ షేక్ గౌస్, హెచ్ఎంలు రసూల్, వెంగళ రెడ్డి, ఉపాధ్యాయులు గోదాసు వేమ నారాయణ, కమ్మనేతి వెంకటేశ్వర్లు, సీఆర్పీ రమణయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

టీడీపీకి సాధికారిక సారథులే కీలకం

ప్రజాశక్తి-వెలిగండ్ల :

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

టీడీపీకి సాధికారిక సారథులే కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని 21 పంచాయతీల్లో గ్రామాల్లో కుటుంబ సాధికారిక సారథులతో, మండల టిడిపి నాయకులతో వెలిగండ్ల టిడిపి కార్యాలయం ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కష్టపడి పని చేసిన వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందనడానికి తానే ఉదాహరణ అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సూచించారు. ఆశించిన పదవి రానంత మాత్రాన మనం అక్కడితో ఆగిపోకుండా రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కోసం పని చేయాలన్నారు. గత ఐదేళ్లలో పార్టీ అధికారంలో లేనప్పటికీ నిబద్ధతతో కార్యకర్తలు కష్టపడి పనిచేసారని అలాంటి వారికి పార్టీ తగిన గుర్తింపు ఇచ్చి అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.

గన్నవరం బ్రిడ్జి పరిశీలన

గత 12 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న గన్నవరం బ్రిడ్జిని పూర్తి చేస్తానని ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు కోట్ల 20 లక్షలు నిధులు మంజూరు చేయించి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా శనివారం గన్నవరం బ్రిడ్జిని పరిశీలించి త్వరలో బ్రిడ్జిలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గవరకట్ల హరికృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, మాజీ జెడ్పిటిసి చల్లా సురేంద్రబాబు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, కర్ణాటి భాస్కర్ రెడ్డి, ముక్కు పెద్దిరెడ్డి, కొండు విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ సభ్యుడు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

త్వరలో దర్శికి రైళ్ల రాకపోకలు

రైల్వే స్టేషన్ పనులను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-దర్శి

వచ్చే ఫిబ్రవరి కల్లా దర్శి రైల్వేస్టేషన్‌కు రైళ్ల రాకపోకలు కొనసాగుతాయని డివిజనల్ రీజినల్ మేనేజర్ సుధేష్ణసేన్ అన్నారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్ పనులను డీసీఎం ప్రదీప్‌కుమార్, డిఓఎం శ్రీనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే పనులు వేగంగా జరుగుతున్నాయని, దర్శిలోకూడా పూర్తి కావచ్చాయని వచ్చే ఫిబ్రవరి నాటికి రైళ్లు దర్శికి వస్తాయన్నారు. అదేవిధంగా కొన్నిచోట్ల పనులు అక్కడక్కడ ఇంకా పూర్తి కావాల్సి ఉందన్నారు. వారి వెంట రైల్వే స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి శనివారం నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బొనిగల సుబ్బారావు, పంతగాని నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. జాతీయ స్థాయిలో మతోన్మాద ఆర్‌ఎస్‌ఎస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి ఏచూరి అని అన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండా పట్టి చివరి వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి చిరస్మరణీయులని అన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్, సురేష్, జ్యోతి పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నియోజకవర్గంలోని అమృతలూరు గ్రామానికి చెందిన మండవ రమాదేవికి రు.4,50 లక్షలు, పెదపూడి గ్రామానికి చెందిన కుర్ర పూర్ణ కుమారికి రు.3.50 లక్షలు, పెరవలిపాలెం గ్రామానికి చెందిన గుర్రంశెట్టి వెంకట కిషోర్‌కు రూ.1.20 లక్షలు చొప్పున రు.9.20 లక్షలు సిఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా వాటిని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చేతుల మీదుగా శనివారం అందజేశారు. అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలలో చేరీ చికిత్సలు పొందుతుండగా వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి విడుదలైనట్లు తెలిపారు. సీఎం సహాయ నిధి రోగుల పట్ల ఒక వరమని అన్నారు. వీటిని బాధితులు, బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో వేమురు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి భాను గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రోడ్డు ప్రమాదంలో ఒక కన్ను పూర్తిగా కోల్పోయి కాళ్లు, చేతులు పనిచేయక మంచానికే పరిమితమై ఇబ్బంది పడుతున్న వ్యక్తికి హెల్పింగ్ హాండ్స్ చేయూత అందించింది. యద్దనపూడి మండలం గన్నవరంకు చెందిన మద్దుమాల పోలేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఎటువంటి జీవనాధారం లేక ఇబ్బందులు పడుతున్నాడు. సమాచారం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పటాన్ కాలేషావలి, సభ్యులు శనివారం ఆయన నివాసానికి వెళ్లి స్థానిక టిడిపి నాయకులు రంగయ్య చౌదరి సమక్షంలో రూ.7వేలు నగదు, 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ తమ పరిసరాల్లో ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు తమ పరిధిలో సహాయపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్ఐ కె హరిబాబు, పుట్ట అయ్యప్ప స్వామి, షేక్ హబీబా, బొల్లాపల్లి పౌల్, బెన్ని బాబు, పోపూరి సునీల్, పఠాన్ వలి బాబు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి
- అంగన్‌వాడీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - చీరాల

ఐక్య పోరాటాలతోనే అంగనవాడిల సమస్యలు పరిష్కారం అవుతాయని అంగన్‌వాడి ఉద్యమాన్ని బలోపేతం చేసుకుని పోరాటాలు చేసి సమస్యలు సాధించుకోవాలని యూనియన్ రాష్ట్ర నాయకురాలు వై సుజాతమ్మ అన్నారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ద్వితీయ మహాసభలు స్థానిక ఎస్‌జె రంగనాయకులు, బాపనమ్మ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. మహాసభల ప్రారంభంలో యూనియన్ నాయకురాలు కృష్ణకుమారి సిఐటియు జెండా ఆవిష్కరించారు. అనంతరం కె ఝాన్సీ, నాగమణి అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో సుజాతమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. పేదవారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అంగన్‌వాడీలు విపరీతమైన పని భారాన్ని మోస్తున్నారని అన్నారు. తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు. వేతనాల పెంపు కోసం ఐక్య పోరాటమే మన మార్గమని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ముజుందారు మాట్లాడుతూ గతంలో 42 రోజుల పాటు అంగన్‌వాడీలు సమ్మె చేసినప్పుడు ప్రస్తుత కూటమి నాయకులు ప్రతిపక్షంలో ఉండి మద్దతిచ్చారని గుర్తు చేశారు. సమస్యలు పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు. ఆ హామీలు ఇప్పుడు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి నివేదికలో గత మూడేళ్లలో జరిగిన పోరాటాలు చర్చించారు. 42 రోజుల సమ్మె ఫలితంగా అనేక జీఓలు సాధించుకున్నామని తెలిపారు. రాబోయే కాలంలో జిల్లాలో ఉద్యమాన్ని మరింత బలపర్చాలని చెప్పారు. సమావేశంలో సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రేఖా ఎలిజిబెత్

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కె ఝాన్సీ, పి రేఖ ఎలిజిబెత్, ఉపాధ్యక్షులు పి ప్రమీల, అనిత, నాగమణి, శారద, బసవమ్మ, సహాయ కార్యదర్శులు ఎ బ్యూలా, జ్యోతి నిర్మలత, మల్లీశ్వరి, రాణి, శైలజలు తోపాటు 17 మందితో నూతన కమిటి ఎన్నిక జరిగింది. ఈ మహాసభలో వేటపాలెం ప్రాజెక్ట్ నాయకురాలు సుజీవన జ్యోతి, నిర్మల, సులోచన, శిరీష, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

నూతన అధ్యక్ష, కార్యదర్శులు కె ఝాన్సీ, రేఖా ఎలిజిబెత్

సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రేపల్లె

సిఐటియు జిల్లా మహాసభల్లో భాగంగా సెప్టెంబరు 27న పట్టణంలో జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని హైర్‌బస్ వర్కర్స్‌ను సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం జరిగిన మదర్ థెరిస్సా హైర్ బస్ (అద్దె బస్) ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపల్లె డిపో పరిధిలో హైర్ బస్ డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి డిపో అధికారులు చొరవ చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు. హైర్ బస్ డ్రైవర్లకు ప్రభుత్వ హామీలో భాగంగా ఆన్ కాల్ డ్రైవర్లుగా ఆర్టీసీ డిపో ప్రభుత్వ బస్ డ్యూటీలు ఇవ్వాలని కోరారు. 35మంది హైర్ బస్ డ్రైవర్లు ఉంటే కొత్తగా సెలెక్ట్ చేసిన ఆన్ కాల్ డ్రైవర్లకు డ్యూటీలు కేటాయిస్తున్నారని, ఎక్కువ సంఖ్యలో ఉండి ఎప్పటి నుండో హైర్ బస్ డ్రైవర్స్‌గా డిపో పరిధిలో ఉపాధి పొందుతున్న డ్రైవర్లకు డ్యూటీలు ఇవ్వకపోవడంతో ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. అధికారులు ఒంటెద్దు పోకడ మానుకోవాలని అన్నారు. ప్రతి హైర్ బస్ మీద 3 డ్రైవర్లకు బస్ పాసులు ఇవ్వవలసి ఉన్నప్పటికీ అనేక ఆంక్షలు పెట్టి బస్ పాసులు ఇవ్వడం లేదని అన్నారు. ఇతర డిపోల్లో ఇస్తున్న విధంగానే బస్సు పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్టీసీ బస్ డ్యూటీలకు గతంలో చెల్లించిన మొత్తంలో డ్యూటీకి రూ.400 రాష్ట్ర వ్యాప్తంగా తగ్గించటం వల్ల పెరిగిన ధరలతో ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. యధాతథంగా డ్యూటీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మదర్ థెరిస్సా హైర్ బస్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు, యూనియన్ సభ్యులు భాను, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మణిలాల్

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు

నూతన కలెక్టర్‌కు మొక్క అందిస్తున్న ఆళ్ళమూడి ప్రభాకరరావు, జనసేన శివ నారాయణ, ఎమ్మెల్యేలు కొండయ్య, నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్‌ను శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మర్యాద పూర్వకంగా శనివారం కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. పూల మొక్క అందజేశారు. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్‌ను జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

చీరాల : నూతన కలెక్టర్‌గా నియమితులైన వాసుదేవ వినోద్ కుమార్ శాసన సభ్యులు మద్దలూరి మాలకొండయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కొల్లూరు : నూతన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను ఆయన చాంబర్లో కలిసి పుష్పగుచ్ఛం, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆళ్ళమూడి ప్రభాకరరావు సత్కరించారు. ఆయన వెంట ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఈపూరు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వినోద్ కుమార్‌ను తహశీల్దారు మేక శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దారు అనగాని శాంత లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన భట్టిప్రోలు తహశీల్దారు శ్రీనివాసరావు

నేడు సీతారాం ఏచూరి స్మారక ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - బాపట్ల

కమ్యూనిస్టు యోధులు, అమరులు, ప్రజా నాయకులు సీతారాం ఏచూరి స్మారక ఉచిత వైద్య శిబిరం ఆదివారం పట్టణంలోని ఉప్పరపాలెం శివారు ప్రాంతం శారదాపురి కాలనీలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, నాయకులు పి కొండయ్య, తిరుమలరెడ్డి శనివారం తెలిపారు. సిఐటియు, జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరంలో మహిళలకు గర్భకోశ సమస్యలు, ముక్కు, గొంతు, చెవి, ఎముకలు, నరాల సంబంధిత వ్యాధులతో పాటు షుగరు, బిపి, ఇతర నొప్పులు వంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. శిబిరంలో ఈఎన్‌టి వైద్యులు ఆర్ రమేష్, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ సునీత, డాక్టర్ కె మధుబాబు, డాక్టర్ సిద్ధార్థ మన్నవ వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. హాజరైన వారందరికీ ఉచితంగా వైద్యపరీక్షలు చేయడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు.

యూరియా పంపిణీ పకడ్బందీగా జరగాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా యూరియాను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒ,మండల వ్యవసాయ అధికారులతో యూరియా పంపిణీపై శనివారం వీక్షణ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పకడ్బందీగా పంపిణీ జరగాలని అధికారులను ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు సోమవారం నుంచి ఆదివారం వరకూ జిల్లాకు ఎంత యూరియా అవసరముందో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మండలాల వారీగా ఎన్ని ఎకరాలలో పంటలు వేశారని నిర్ధారణ చేసుకోవాలని ఆదేశించారు. యూరియా ఎంత వచ్చింది,ఎంత రైతు సేవా కేంద్రాలకు పంపించాం అనే విషయాలపై ప్రతి రోజు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఏ మండలంలో రైతులు వ్యవసాయం చేస్తుకుంటున్నారో ఆ మండలంలో నే రైతులకు యూరియా పంపిణీ చేయాల్సిన బాధ్యత మండల వ్యవసాయ అధికారులదేనని తెలిపారు. మండలంలో ఎన్ని ఎకరాలలో పంటల సాగు జరిగిందో అన్ని ఎకరాలకే యూరియా పంపిణీ చేయాలన్నారు. మండలాలలో ఇప్పటి వరకు ఎంత యూరియా పంపిణి చేశారు, ఇంకా ఎంత అవసరం అవుతుందని అంచనాలు చేసుకోవాలన్నారు. ఎరువుల కొరత, అధిక ధరలు ఉంటే కంట్రోల్ రూమ్ 82470 40131 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద గ్రామ వ్యవసాయ అధికారి, విఆర్ఒ లేదా వీఆర్‌ఏ, ఓ పోలీస్ అధికారి పంపిణీని పరిశీలించాలన్నారు. రైతు సేవా కేంద్రం వద్ద ఉన్న విఆర్ఒ, విఆర్ఎ, గ్రామ వ్యవసాయ అధికారి యూరియాకు వచ్చే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు వేశారు, వారికి ఎంత అవసరమవుతుందో వంటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఎవరికైనా ఎక్కువ ఇస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపార. జాయింట్ టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రతిరోజు రైతు కేంద్రాలను పరిశీలించాలన్నారు. రైతు కేంద్రాలకు వచ్చే రైతులకు ముందుగానే టోకెన్లు ఇవ్వాలన్నారు. ఒక్క వేళ టొకన్లు ఇచ్చిన అందరికి ఉన్న యూరియా సరిపోకపోతే టొకన్లు ఇచ్చిన వారికి ముందుగానే సమాచారం తెలియజేయాలన్నారు.అలాంటి వారు మరుసటి రోజు వచ్చి తీసుకునేలా తెలియజేయాలన్నారు. యూరియా పంపిణీ లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఎడిఎ అన్నపూర్ణ, జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

కమిషనర్‌తో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

కమిషనర్‌ను కలిసిన మానవత సంస్థ ప్రతినిధులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ ప్రతినిధి బందం, సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావును శనివారం కలిసి మానవత సంస్థ సేవా అందిస్తున్న కార్యక్రమాల గురించి కమిషనర్‌కు వివరించారు. తమ సంస్థ నగర ప్రజలకు ఉచితంగా అందజేస్తున్న ఫ్రీజర్ బాక్సులు , శాంతి రథం ఉంచుకొనేందుకు ఆర్‌టిసి బస్టాండ్ పక్కన గల మహాప్రస్థానంలో అవకాశం కల్పించాలని కోరారు. కోరగా అందుకు కమిషనర్ అనుమతి మంజూరు చేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఒంగోలు శాఖ తరపున ఒంగోలులోని శ్మశానాలను శుభ్రం చేసి ఆధునీకరించుటకు కమిషనర్ ఆమోదం తెలిపారుజ ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, జిల్లా కమిటీ బాధ్యులు తమటం రామిరెడ్డి, అధ్యక్షుడు శరభలింగాచారి, కోశాధికారి ఎం.భోజిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ మోటుపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వడ్డేంపూడి సుజాత రావ్, కోసూరిశ్రీదేవి, చెరుకూరిఆదిలక్ష్మి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న జిల్లా బీసీ సంక్షేమ అధికారి

కలెక్టర్‌ను కలిసిన జిల్లా బీసీ సంక్షేమ అధికారి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి.రాజాబాబును జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి ఎస్.నిర్మల జ్యోతి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ క్యాలెండర్ ప్రకారం, జిల్లా స్థాయి అండర్-17, అండర్-19 బాలబాలికల ఉషు (అథ్లెటిక్స్) సెలక్షన్స్ శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మార్కాపురం డిప్యూటీ డిఇఒ శ్రీనివాసరావు,మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత పి. ప్రకాష్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. వెంకటేష్, సెక్రటరీ జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు జిల్లాచ నుంచి ప్రాతినిధ్యం వహించనున్న బాలబాలికల జట్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ పి. శబినాథ్, గేమ్స్ అసోసియేషన్ సెక్రటరీ చక్కా వెంకటేశ్వర్లు, ఉమెన్స్ స్కూల్ గేమ్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎ. శిరీష, మాంటిస్సోరి ప్రిన్సిపల్ నూరుద్దీన్ త పాల్గొన్నారు. పోటీలకు రెఫరీలుగా పి. వెంకట నారాయణ, కఠారి రాజు, డిఎస్. కుమార్, శ్రీహరి వ్యవహరించారు.

ఎంపికలకు హాజరైన విద్యార్థులు

కక్షిదారులకు సత్వర న్యాయమే లక్ష్యం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జాతీయ లోక్‌అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి తెలిపారు. జిల్లా కోర్టు సముదాయంతో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో సుమారు 167 సివిల్ వ్యాజ్యాలు, 6,558 క్రిమినల్ వ్యాజ్యాలు, 4 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామన్నారు. కక్షదారులకు మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు, కొన్ని రకాలైన ఇతర కేసుల్లో దాదాపుగా రెండు కోట్ల రూపాయలు పరిష్కారం రూపంలో చెల్లింపులు చేశామన్నారు. కేసుల పరిష్కారం కోసం ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 25 బెంచీలు ఏర్పాటు చేశామని, ఈ బెంచీలలో న్యాయమూర్తులు,న్యాయవాదులు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

కలెక్టర్‌కు కమిషనర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజాబాబును ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న కమిషనర్

సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అందజేశారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం 33 మంది లబ్ధిదారులకు రూ.27.38 లక్షల సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్థిక సాయాన్ని ఉపయోగించుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ముత్తన శ్రీనివాసులు, టిడిపి నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల డిఆర్‌డిఎ పీడీ ఆకస్మిక బదిలీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) ప్రాజెక్ట్ డైరక్టర్ శ్రీనివాసరావు ఆకస్మికంగా బదిలీ అయ్యారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, డిఆర్‌డిఎ ఆర్థిక వ్యవహారాల్లో చోటు చేసుకున్న అంశాల కారణంగా ఆయను బదిలీ చేసినట్లు తెలుస్తుంది. శనివారం ఉదయం జిల్లా నూతన కలెక్టర్ వినోద్ కుమార్ భాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన్ని కలసి పూల బొకే అందజేసిన పీడీ గంట వ్యవధి లోనే మరోసారి కలెక్టర్‌ను కలిసి తన బాధ్యతల నుంచి తప్పుకున్నారు. డిప్యూటీ కలెక్టర్ లవన్న ఇన్‌ఛార్జి పీడీగా వ్యవహరించనున్నారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి బదిలీ జరిగిన రెండు రోజుల్లోనే డిఆర్‌డిఎ పీడీ శ్రీనివాసరావు కూడా బదిలీ కావడం స్థానికంగా చర్చనీయాంశమయింది.

ఎమ్మెల్యే దామచర్లను సత్కరిస్తున్న ముస్లిం నేతలు

ఎమ్మెల్యే జనార్ధన్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ముస్లింల పక్షపాతిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు నిలిచారని టిడిపి మైనార్టీ నాయకులు కొనియాడారు. ముస్లింల సంక్షేమ పట్ల ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని,నగర పరిధిలోని కేశవరాజు కుంటలో ముస్లిం ఖబరస్థాన్ (శ్మశాన వాటిక) మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించి తన గొప్ప మనసును చాటుకున్నారన్నారు. నగర టిడిపి మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో ముస్లిం ఖబరస్తాన్ (శ్మశాన వాటిక) కోసం 3 ఎకరాల స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే దామచర్లను టిడిపి ముస్లిం నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా టిడిపి మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు నేతత్వంలో ముస్లింలకు 2014-19 కాలం ఒక స్వర్ణ యుగం గా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర ముస్లిం నాయకులు షేక్ కఫిల్ బాషా, పఠాన్ హనీఫ్ ఖాన్, షేక్ అజీమున్నీసా, షేక్ శిలార్, షేక్ మున్నా, సయ్యద్ కరిముల్లా, షేక్ అల్లాబక్షు , పఠాన్ మహమ్మద్ ఖాన్, పఠాన్ నాయబ్, షేక్ ఆరిఫా, షేక్ ఖాసిం, షేక్. సుల్తాన్, షేక్ మహబూబ్ బాషా, షేక్ షబ్బీర్, షేక్.యాకుబ్ ఆలి, పఠాన్ అహమ్మద్ బాషా, అబ్దుల్లా, షేక్ సాధిక్, యూసుఫ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో విలీన గ్రామాల చిక్కుముడి వీడేనా?

- మునిసిపాలిటీకి సజావుగా ఎన్నికలు జరిగేనా!
- ఆరేళ్లుగా నిలిచిన ఎన్నికలు

ప్రజాశక్తి - బాపట్ల

ఆరేళ్లుగా పురపాలక ఎన్నికలు లేవు. ఈ సారైన ఎన్నికల నిర్వహణ సజావుగా జరుగుతుందా? లేదా అనే అంశం తాజాగా ప్రశ్నార్థకంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు 2026 జనవరిలోనిర్వహించేందుకు ఈ ఏడాది అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ, నవంబర్ 15లోగా ఓటర్ల జాబితా, నవంబర్ 30లోగా పోలింగ్ కేంద్రాలు, డిసెంబర్ 15లోగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో ప్రస్తుతం పట్టణంలో మున్సిపల్ ఎన్నికలపై చర్చ మొదలైంది. ఆరేళ్లుగా నిలిచిపోయిన మున్సిపల్ ఎన్నికలకు అధికారులు ఓటర్ల జాబితా సిద్ధం చేయడంలో నిమగ్నమై ఉన్నారు. వచ్చేఏడాది జనవరిలోగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్న ఎన్నికల సంఘం నిర్ణయంతో పురపాలక సంఘ ఎన్నికలపై కసరత్తు ప్రారంభమైంది. అయితే బాపట్ల పురపాలక సంఘ ఎన్నికలు సజావుగా జరుగుతాయా అనేది ప్రజల్లో చర్చనీయాంశమైంది.

2020 నుండి ఎన్నికలు వాయిదా

బాపట్ల పురపాలక సంఘానికి 2020 నుండి ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. విలీన గ్రామాల ప్రక్రియపై కొందరు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ పరిస్థితి ఎదురైంది. ఈ అంశాన్ని కొలిక్కి తీసుకొచ్చేలా ప్రయత్నాలు ప్రారంభించింది. పురపాలక సంఘంలో విలీనమైన గ్రామాల పరిస్థితిపై పురపాలక శాఖ తీసుకునే నిర్ణయంపై ఎన్నికల ప్రక్రియ ఆధారపడి ఉంది. ఈ అంశాన్ని ఓ కొలిక్కి తీసుకొచ్చేలా ప్రయత్నాలు ప్రారంభించింది. ఈపాటికే విలీన గ్రామాలపై కోర్టులో వ్యాజ్యాలు నడుస్తు న్నాయి. ఆయా గ్రామాలను పురపాలక సంఘానికి అప్పగిస్తూ సంబంధిత శాఖ చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ మధ్యలో ఎదురయ్యే సాంకేతిక

బాపట్ల పురపాలక సంఘ భవనం

సమస్యలను అధిగమించేలా పురపాలక శాఖ కసరత్తు చేస్తోంది. పట్టణ శివారు గ్రామాల విలీనంపై కోర్టు వ్యాజ్యాలు ఉండటంతో 2020 మార్చిలో ఎన్నికల ప్రక్రియ చేపట్ట లేదు. పురపాలక సంఘంలో ఎనిమిది శివారు గ్రామాలను అధికారికంగా విలీనం చేస్తూ 2019 డిసెంబరు 31న అప్పటి ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. తాజాగా పురపాలక సంఘంలో విలీనం చేసిన గ్రామాలతో కలిపి వార్డుల పునర్వి భజన ప్రతిపాదనలపై అధికారులు, ప్రజలు, రాజకీయ పక్షాల నుండి అభ్యంతరాలు స్వీకరించారు. ఎనిమిది గ్రామాలను పట్టణంలో విలీనం చేసిన తరువాత వార్డుల పునర్విభజనలో 34 వార్డులతోనే అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. పాత వార్డులు రద్దు కాగా విలీన గ్రామాలతో కొత్తవి ఏర్పాటు చేశారు. గతంలో రైలుపేటలో ఎనిమిది వార్డులు ఉండేవి. ప్రస్తుతం అవి ఆరుకు తగ్గిపోయాయి. నందిరాజుతోటను 9వ వార్డుగా, కొండుబొట్ల వారిపాలెం 10వ వార్డుగా ఏర్పాటు చేశారు. వల్లువారిపాలెం 11వ వార్డులో చేర్చారు. ముత్తాయపాలెం 20వ వార్డుగా, సూర్యలంక, రామ్ నగర్, ఆదర్శనగర్, హనుమంతనగర్, మద్దిబోయినవారిపాలెంలో దక్షిణ భాగాన్ని 21వ వార్డుగా మరుప్రోలు వారి పాలెం, ఆసోది వారిపాలెం వార్డుగా, పడమర బాపట్లలోని దరివాదకొత్త పాలెం, మహాత్మాజీపురం, కుక్కలవారిపాలెం, నాగేంద్ర పురం, వైఎస్ఆర్ కాలనీ, సుబ్బారెడ్డిపాలెం కలిపి 34వ వార్డుగా ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు చేశారు. పట్టణంలో గతంలో ఉన్న ఆరు వార్డులు తగ్గిపోగా విలీన గ్రామాలతో కొత్తగా ఆరు ఏర్పడ్డాయి. వార్డుల పునర్వి భజన ప్రక్రియ అంతా గందరగోళంగా ఉందని తెలుగుదేశం, జనసేన నేతలు అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వార్డుల విలీనంలో స్పష్టత లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే గాదె వెంకటరెడ్డి సైతం పునర్విభజన ప్రతిపాదనలు ఎవరికీ అర్థం కావటం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొండుబొట్లపాలెం, నందిరాజుతోట గ్రామాలను వేర్వేరు వార్డులుగా కాకుండా రెండు గ్రామాల్లో భాగాలను కలుపుతూ రెండు వార్డులుగా ఏర్పాటు చేయటంపై నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని వార్డుల విభజన ప్రక్రియ పూర్తయ్యాక రిజర్వేషన్లు ఖరారు చేయాలి. వార్డుల వారీగా పోలింగ్ బూత్ లు, ఓటర్ల జాబితాలు రూపొందించాలి. ఈ ప్రక్రియ పూర్తి చేయటానికి గడువే లేకుండా పోయింది. ఎస్ఈసీ పురపాలక ఎన్నికల ప్రకటన విడుదల చేయటానికి ముందే ఓ కొలిక్కి తీసుకు రావాలి. విలీన గ్రామాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన పురపాలక సంఘాలన్నిటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారులు భావించారు. సంపూర్ణంగా విలీనమైన కొండుబొట్లవారిపాలెం, తూర్పుబాపట్ల, మరుప్రోలువారిపాలెం, పడమర బాపట్ల, సూర్యలంక, ముత్తాయపాలెం గ్రామ పంచాయతీలతోపాటు, ఆసోదివారిపాలెం, వల్లువారిపాలెం గ్రామాలు పాక్షికంగా విలీనం అయ్యాయి. విలీనానికి ముందు పట్టణ జనాభా 70,777 కాగా విలీనం తరువాత 1.70లక్షలకు చేరింది. విలీనానికి ముందు ఓటర్లు 55,801 ఓటర్లు ఉండగా 2020 మార్చి నాటికి 71,293 ఓటర్లు ఉన్నారు. పోలింగ్ బూతుల సంఖ్య 56 నుండి 73కు పెరిగింది. తాజాగా ప్రభుత్వం విలీన గ్రామాలపై దృష్టి పెట్టింది. వీటిని పూర్తిస్థాయిలో పురపాలక సంఘానికి అప్పగించేలా కసరత్తు ప్రారంభమైంది. తాజాగా ప్రభుత్వం మూడు నెలల్లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్న నిర్ణయం సమయం సరిపోయే అవకాశం లేదని చెప్తున్నారు.

మాట్లాడుతున్న హెచ్ఎం రాఘవరెడ్డి

ఆటలతో శారీరక, మానసిక ఆరోగ్యం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం కెవిఆర్ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో అండర్ 14, 17 బాల బాలికలకు క్రీడా పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం రాఘవరెడ్డి మాట్లాడారు. ఆటల పోటీలు శారీరక దారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని అన్నారు. తద్వారా విద్యార్థులు చదువులో కూడా ఉన్నతంగా రాణించ గలుగుతారని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల పోటీలు, ఇతర కరిక్యులర్ యాక్టివిటీస్‌లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఉన్నత పాఠశాల పిఇటి, మండల కో ఆర్డినేటర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆటల పోటీల్లో అందరు పాల్గొని, ఇష్టంగా ఆడాలని అన్నారు. అప్పుడే ప్రైజులు వాటి అంత అవే వస్తాయని చెప్పారు. కోకో, కబడ్డీ, యోగా, చెస్, వాలీ బాల్, విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వాతావరణం చల్లగా ఉండటంతో బాల, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యద్దనపూడి, అనంతవరం, గన్నవరం, పూనూరు, గురుకుల పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పూనూరు పాఠశాల హెచ్ఎం ఎవం శ్రీనివాస్, పిఇటి రామకృష్ణ, అంకరాజు, చంటి, పర్చూరు జోనల్ కన్వీనర్ కోటేశ్వరరావు, తాళ్లూరు శ్రీనివాసరావు, రఘు, ఉపాధ్యాయుడు రామకృష్ణ, తుర్లపాటి శ్రీనివాస్, షఫీ, విశ్రాంత పిఇటి లక్ష్మీనారాయణ, అనంతరం ఉపాధ్యాయులు జి శ్రీనివాసరావు, యోహాను, రామ్మోహన్, సిహెచ్ శ్రీనివాసరావు, జాతీయ కోకో ప్లేయర్ శాంతి, గుదే తారకరామారావు, రామేశ్వరరావు పాల్గొన్నారు.

ఆత్రేయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్రేయకు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

'మనసున్న మనిషికి సుఖము లేదంతే' అని మనిషి మనసులోని సున్నిత భావవ్యక్తీకరణలో ఆత్రేయ తనకు తానే సాటి అని సాహితీ భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అన్నారు. ఆత్రేయ 36వ వర్ధంతి సందర్భంగా సాహితీ భారతి కార్యాలయంలో ఆత్రేయ చిత్రపటానికి పూల మాల వేసిన శనివారం నివాళ లర్పించారు. వర్మ మాట్లాడుతూ ఆత్రేయ దాదాపు 400 చిత్రాలకు 1400 పైచిలుకు పాటలు రచించి తెలుగు సాహితీ ప్రియులను అలరించారని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి మద్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ ఆత్రేయ రచించిన కప్పలు, ఎన్జీఓ, ఈనాడు వంటి అద్భుత నాటకాలు బహుళ ప్రజాదరణ పొందాయని అన్నారు. ప్రముఖ హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జిలానీ మాట్లాడుతూ ఆత్రేయ సన్నివేశానికి అనుగుణంగా అతి సున్నిత పదాలతో సంభాషణ రాసేవారని అన్నారు. కార్యక్రమంలో సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్, కోశాధికారి ఆదం షఫీ, ఎం జకరియా, షేక్ నిహాల్ అహ్మద్, బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి, కస్తూరి శ్రీనివాసరావు, కె కాళిదాసు పాల్గొన్నారు.

16న బైకుల వేలం

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసులు సీజ్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలకు ఈ నెల 16న వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ ఆర్ దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 బైకులు తమ కార్యాలయంలో వేలం పాట జరుగుతుందని అన్నారు. ఆసక్తి కలిగిన వారు డిపాజిట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో హాజరు కావాలని అన్నారు. మరిన్ని వివరాలకు 94409 02476 నెంబరులో సంప్రదించాలని అన్నారు.

పేద విద్యార్థికి రోటరీ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని చిమ్మిరిబండకు చెందిన దుడ్డు కిషోర్ కుమారుడు ప్రేమ్ చంద్ చదువులో ముందంజలో ఉంటున్నాడు. తండ్రి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉన్నత చదువులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న సమయంలో విద్యార్థి సమస్యను రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు తాళ్ళూరి సాంబశివరావుకు తెలిపారు. ఆయన విద్యార్థికి అయ్యే ఫీజులు తాను భరిస్తానంటూ ముందుకు వచ్చి గత నాలుగేళ్లుగా ఫీజు కాలేజీలో చెల్లిస్తున్నారు. ఈ సంవత్సరం ఫీజు రూ.20వేలు మార్టూరు ఎఫర్ట్ కార్యాలయంలో జరిగిన రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, రావి అంకమ్మ చౌదరి, అధ్యక్ష, కార్యదర్శులు మాదాల సాంబశివ రావు, నాగేశ్వరరావు, రవికుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

రోగులను పరామర్శిస్తున్న డిఎంఅండ్ హెచ్ఓ

వెల్లటూరు వైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ సూచించారు. మండలంలోని వెల్లటూరు పిహెచ్‌సిని ఆమె శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వైద్య సిబ్బంది పనితీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. వైద్యశాల ప్రాంగణంలో పరిశుభ్రత పాటించాలని చెప్పారు. రికార్డులు, ప్రతి రోజూ నమోదు చేసే ఓపి రిజిస్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు జి అబ్రహం లింకన్, ఎల్ పవన్ చైతన్య, వైద్యశాల సూపర్వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ ఎం శ్రీనివాసరావు

ఆలయ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంకు వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ధర్మకర్త మండలి కృషి చేస్తుందని దేవస్థానం చైర్మన్ ఎం శ్రీనివాసరావు అన్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి సాధారణ సమావేశం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మద్దినేని శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. దసరా నవరాత్రుల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు చర్చించారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణం పూర్తి చేసేందుకు దాతల సహకారం తీసుకోనున్నట్లు తెలిపారు. వసతి గృహం దాతను సంప్రదించి నిర్మాణాలు గురించి వ్రాతపూర్వకంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. దేవాలయంలో అన్నదాన పథకం అమలుకు తగిన అనుమతులు గురించి చర్చించారు.

నాగేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న వరికూటి అశోక్ బాబు

నాగేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని పెదపాలెం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు కుంపటి నాగేశ్వరావు శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు వైసిపి పెదపాలెం గ్రామ అధ్యక్షులు రవి బాబు, దున్న మధు, పలువురు వైసీపీ నాయకులతో కలిసి నాగేశ్వరావు మృత దేహానికి నివాళులర్పించారు. నాగేశ్వరావు కుటుంబానికి సానుభూతి తెలిపారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద ఈనెల 15 నుండి అక్టోబర్ 15 వరకు సంతమాగులూరు, బల్లికురవ మండలాల్లోని అన్ని గ్రామాల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు పశుసంవర్థక సహాయకులు వేస్తారని పశుసంవర్థక ఏడి డాక్టర్ కె ప్రభాకరరెడ్డి తెలిపారు. స్థానిక పశు వైద్యశాల వద్ద పశుసంవర్థక సహాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన పశువుల్లో పాల ఉత్పత్తి, సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం వల్ల పశుపోషకులు ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. పాలు త్రాగే దూడల్లో మరణాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. గాలికుంటు వ్యాధి టీకాల వలన పాడిపశువుల్లో వ్యాధిని నిరోధించి, పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్ధీకరించవచ్చని తెలిపారు. మగ పశువుల్లో పని సామర్థ్యం తగ్గకుండా కాపాడవచ్చని అన్నారు. దూడల్లో మరణాలు నివారించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. పశుపోషకులు తమ పశువులకు సకాలంలో టీకాలు వేయించి కాపాడుకోవాలని సూచించారు.

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఎమ్మెల్యే ఆనందబాబు పరామర్శ

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు, వేమూరు మండలాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి నాయకుల కుటుంబాలను శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు శనివారం పరామర్శించారు. చుండూరు మండలం మున్నంగివారి పాలెం సర్పంచ్ అమ్మిశెట్టి శ్రీరామ మూర్తి అల్లుడు లక్కీంశెట్టి వెంకటప్పయ్య (37) అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. వేమూరు మండలం చంపాడు గ్రామానికి చెందిన పీకా కమలాకర్ తల్లి పీకా సువార్తమ్మ (75) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు టిడిపి అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శేష బ్రహ్మచారి

ప్రజాశక్తి - పర్చూరు

శేషబ్రహ్మచారి

విధేయత, పార్టీ పట్ల నిబద్ధతగా పనిచేసిన నేతలకు కూటమి ప్రభుత్వంలో గౌరవం లభిస్తుందని టిడిపి నేతలు పేర్కొన్నారు. పర్చూరుకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు, బీసీ సెల్ నేత కోడూరి శేష బ్రహ్మచారి ఏపి విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులు అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. శేష బ్రహ్మచారికి ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ బిట్రా భాను శంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉత్తమ పరిశోధకుడిగా డాక్టర్ బిట్ర భాను శంకర్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు కెఎస్‌కె కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్, ఆంగ్ల విద్యా బోధకులు డాక్టర్ బిట్రా బాను శంకర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బోధన విధానంలో ఉత్తమ పరిశోధకునిగా అవార్డు అందుకున్నారు. విజయవాడలోని కానూరు వైవి రావు సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఆంధ్రప్రదేశ్ ఎంఎడ్ ప్రాస్పరిటీ అసోసియేషన్ (ఎపిఎంపిఎ) ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు. విద్యారంగంలో ఆయన చేసిన పరిశోధనలు, శాస్త్రీయ కృషి, విద్యార్థుల పట్ల చూపుతున్న అంకితభావంతో ఉత్తమ పరిశోధకుని అవార్డుకు (బెస్ట్ రీసెర్చ్) రావడానికి కారణం అయ్యాయని కళాశాల యాజమాన్యం తెలిపింది. శంకర్ సాధనకు పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని పేర్కొన్నారు. విద్యాబోధనలో ఆయన కృషిని అభినందించారు. విద్యా బోధన, విద్యార్థుల పర్యవేక్షణలో ఆయన సేవలు తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా ఉంటుందని అన్నారు. ఈ మేరకు భట్టిప్రోలు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్లలో లోక్ అదాలత్‌లో జడ్జీ, న్యాయవాదులు

న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టుల సముదాయం ఆవరణలో న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ 6వ అదనపు జిల్లా జడ్జి కె శ్యాం బాబు, జి వాణి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్ పర్యవేక్షణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 239 కేసులు పరిష్కరించినట్లు ఎపిపి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల అవినాష్ తెలిపారు. 25 సివిల్, 212 క్రిమినల్, 2 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. రూ.1,32,30,073 లావాదేవీలు జరిగాయని అన్నారు. లోక్ అదాలత్‌లో ఎపిపి గవిని శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు భీమా లీలా కృష్ణ, బి కమల్ కుమార్, డి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అద్దంకి : స్థానిక కోర్టు సముదాయ ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 739 కేసులు పరిష్కారం చేసినట్లు సీనియర్ సివిల్ జడ్జి డి నాగ వెంకటలక్ష్మి తెలిపారు. 27 సివిల్ కేసులు, 176 క్రిమినల్ కేసులు, రెండు చెక్కు బౌన్స్ కేసులు, 534 పెట్టి కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కేసులకు సంబంధించి రూ.56.74లక్షల లావాదేవీలు జరిగాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి అఖిల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు కరి రామకృష్ణారావు, ఎం శ్రీనివాసరావు, డి హైగ్రీవాచారి, ఎంఎ సత్యవతి పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 586 కేసులు పరిష్కారమైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. 13 సివిల్ కేసులు, నాలు వివాహ సంబంధిత కేసులు, 31 క్రిమినల్ కేసులు, 13 ఎక్సైజ్ కేసులు, 525 పెట్టి కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. లోక్ అదాలత్ కొరకు రెండు బెంచ్‌లు ఏర్పాటు చేశారు. ఒక బెంచ్ సీనియర్ సివిల్ జడ్జి కె ప్రశాంతి అధ్యక్షతన, రెండో బెంచి జూనియర్ సివిల్ జడ్జి పి శాంతి అధ్యక్షతన నిర్వహించారు. న్యాయవాదులు రావి రమేష్ బాబు, జాన్ బాబు, కట్టా సాల్మన్, ధనలక్ష్మి, ఆర్ సత్యనారాయణ, రమణి, సిహెచ్ సుబ్బారావు పాల్గొన్నారు.

నివురు గప్పిన నిప్పులా 'కేబుల్' వివాదం

పోలీసు స్టేషన్ వద్ద అర్ధరాత్రి వరకు ఆపరేటర్ల ఆందోళన

ప్రజాశక్తి - బాపట్ల

పోలీసు స్టేషన్ వద్ద కేబుల్ ఆపరేటర్లు

బాపట్ల కేబుల్‌పై ఆధిపత్యం కోసం ఆరాటం కొనసాగుతోంది. ఎసిటి టివి నెట్ వర్క్‌ను సమూలంగా తొలగించాలనే ఉద్దేశంతో ఎసిటి టివి కేబుల్ వైర్ల కత్తిరింపు వ్యవహారం నివురు గప్పిన నిప్పులా ఉంది. గత ఆరు నెలలుగా కేబుల్ కత్తిరింపుల వ్యవహారం జరుగుతుంది. కేబుల్ కత్తించిన ప్రతిసారి ఎసిటి యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ కొందరు వ్యక్తులు కేబుల్ వైర్ల కత్తిరింపు కొనసాగిస్తున్నారు. తాజాగా మర్రిపూడి నుండి యాజలి వెళ్లే ఎసిటి కేబుల్ వైర్లను కత్తిరిస్తున్న వ్యక్తులను ఆపరేటర్లు పట్టుకున్నారు. గ్రామస్తుల సహకారంతో వారిని బాపట్ల రూరల్ పోలీసులకు అప్పగించారు. కేబుల్ వైర్లు కత్తిరిస్తున్న వారితోపాటు ఆ ప్రాంతంలోని సాక్షులతో సహా ఆపరేటర్లు పోలీసు స్టేషన్ వద్దకు వచ్చి ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసు స్టేషన్ వద్ద చాలా సేపు తర్జనభర్జనలు జరిగాయి. వైర్లు కత్తిరిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా వ్యక్తులకు అనుకూలంగా పోలీసులు వ్యవహరించే సంకేతాలు వస్తున్నాయని ఆపరేటర్లు నిరసనకు దిగారు. పోలీసుల తీరుపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. వైర్లు కత్తిరిస్తూ నేరుగా దొరికిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆపరేటర్ల నిరసనపై పోలీసులు జోక్యం చేసుకొని వారించబోయారు. అక్కడ కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. తాము ఇచ్చిన ఫిర్యాదు తీసుకొని వారిని అరెస్టు చేయాలని ఎసిటి ఆపరేటర్లు డిమాండ్ చేశారు. రూరల్ సిఐ శ్రీనివాసరావు ఈ విషయమై స్పందిస్తూ ఆపరేటర్లు ఇచ్చిన ఫిర్యాదును పరిగణలో తీసుకొని విచారణ చేస్తామని తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి స్పష్టత వచ్చే వరకు కదిలేది లేదని ఆపరేటర్లు శుక్రవారం అర్ధరాత్రి దాటే వరకు నిరసన వ్యక్తం చేస్తూ పోలీసు స్టేషన్ వద్ద బైఠాయించారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ శేషగిరిరావు

రౌడీషీటర్లకు సిఐ కౌన్సిలింగ్

ప్రజాశక్తి - చీరాల

రౌడీషీటర్లు శాంతియుతంగా జీవించాలని రూరల్ సిఐ శేషగిరిరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు డీఎస్పీ మొయిన్ పర్యవేక్షణలో రూరల్ సర్కిల్ కార్యాలయంలో చీరాల రూరల్, వేటపాలెం పోలీసు స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడవల్లో పాలు పంచుకోకూడదని చెప్పారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసులు ఎప్పుడూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే వారి భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని అన్నారు. ఈపూరుపాలెం ఎస్ఐ చంద్రశేఖర్, వేటపాలెం ఎస్ఐ జనార్ధన్ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు మాదిగ పల్లెలో ఎంఆర్‌పిఎస్ జెండా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ కారంచేడు ఉద్యమ స్ఫూర్తితో మంద కృష్ణ మాదిగ ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. కృష్ణ మాదిగ ఆదేశాను సారం గ్రామస్తులందరూ ఐక్యంగా జెండా నిర్మించడానికి పూనుకొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులను తయారు చేయడంలో ఎంతగానో తోడ్పడిందని జిల్లా నాయకులు దుడ్డు వందనం చెప్పారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు వంగేవరపు రమేష్ మాదిగ, గ్రామస్తులు చుండూరు రమేష్, వేల్పుల శ్యామ్ సుందర్, తేళ్ల ఏరువాక, తేళ్ల పుల్లరాజు, తేళ్ల రాంబాబు పాల్గొన్నారు.

ఎంఎంసి మాజీ చైర్మన్ హనుమంతరావు మృతి

ప్రజాశక్తి - ఇంకొల్లు

హనుమంతరావు(ఫైల్)

పర్చూరు మాజీ ఎంఎంసి చైర్మన్‌గా పనిచేసిన సీనియర్ నాయకులు మదినేని హనుమంత రావు (87) వృద్ధాప్యం రీత్యా అక్కిన్ కంగా శనివారం మృతి చెందారు. ఆయన గతంలో కాంగ్రెస్ ఇంకొల్లు మండల అధ్యక్షులుగా, ఎంపీపీగా పనిచేశారు. మాజీమంత్రి గాది వెంకటరెడ్డి అనుచరుడిగా కొనసాగుతూ కాంగ్రెస్‌లో మంచి గుర్తింపు పొందాడు. అయితే వైసిపి ఏర్పడిన నాటి నుంచి వైసిపిలో ఇప్పటివరకు కొనసాగాడు.

హనుమంతరావు నేత్రాలు దానం

మాజీ ఎంపీపీ, మాజీ ఎఎంసి చైర్మన్ ఎం హనుమంతరావు కుటుంబ సభ్యులు శనివారం ఆయన నేత్ర దానం చేశారు. గుంటూరు పెద్దకాకానికి చెందిన శంకర్ నేత్ర వైద్యశాల వైద్యులు వచ్చి హనుమంతరావు కంటి కార్నియా సేకరించారు. ఆయన భార్య రాజ్యం, కుమారుడు రవి, కుమార్తెల అనుమతితో సేకరించారు. రోటరీ అవయవ దాన కమిటీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహనరావు, కరి కమలేశ్వరరావు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి

ప్రజాశక్తి - వేమూరు

జక్రియ బాబు(ఫైల్)

కొల్లూరు మండలం జువ్వల పాలెం గ్రామానికి చెందిన పాస్టర్ కొక్కిలిగడ్డ జక్రియ బాబు (55) శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన 216 జాతీయ రహదారి లో ద్విచక్ర వాహనంపై చల్లపల్లి వెళుతుండగా మోపిదేవి మండలం కాపతానుపాలెం గ్రామ సమీపంలో చల్లపల్లి నుండి రేపల్లె వైపు వస్తున్న ఈ కారు రోడ్డు దాటుతున్న వ్యక్తిని తప్పించబోయి జక్రియ బాబు బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో జక్రియ బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మోపిదేవి ఎస్ఐ వైవి సత్యనారాయణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రేపల్లె వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - పర్చూరు

గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థి పేర్ని సాత్విక్ కుటుంబానికి విరాళాలు సేకరించి ఆర్థిక చేయూత అందించారు. ఈ విద్యార్థి గత పది రోజులుగా గుంటూరు ప్రైవేట్ ఆసుపత్రిలో మెదడు వాపు వ్యాధి చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం ఆసుపత్రిలో మృతిచెందారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మండలంలోని చెన్నుభొట్ల వారిపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి గోవిందరావు, స్కూల్ అసిస్టెంట్ రత్న మంజరి, దాతలు, ఉపాధ్యాయ ద్వారా సేకరించిన రూ.56వేల నగదును మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి అందజేశారు. గతంలో మండలంలో ఉపాధ్యాయునిగా పనిచేసి ప్రస్తుతం వేటపాలెం మండలంలో పనిచేస్తున్న శ్రీనివాసరావు వారి స్నేహితులు, కుటుంబ సభ్యులు ద్వారా సేకరించిన విరాళం రూ.35వేలు, ఇంకొల్లు మండలం గోనసపూడి చెందిన విక్రమ నారాయణ రూ.10,555, ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. విద్యార్థి మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు. విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి

- ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు కషి చేయాలని కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గా భాద్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. వివిధ శాఖల అధికారులను పరిచయం చేసుకుంటూ, ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలుచేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజా బాబు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జవాబుదారీతనంతో, నిజాయితీతో, బాధ్యతతో విధులను నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకుని జవాబు దారీతనంతో అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపా లన్నారు. ఆ దిశగా అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిష్కారం కాని సమస్య అంటూ ఉండదని, ఆ సమస్య పై ప్రత్యేక దృష్టి సారించి సమగ్రంగా పరిశీలన చేసి వాటి పరిష్కార మార్గాలు, సమస్య మూలలు తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్, జిల్లా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్‌డిఒ కె.లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

శనగపంటకు బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలి

అఖిల పక్ష రైతు సంఘాలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం శనగ పంటకు బోనస్ ప్రకటించి, రైతుల వద్ద ఉన్న పంట మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల పక్ష రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘాల సంయుక్త సమావేశం శనివారం నిర్వహించారు. వడ్డే హనుమారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. వీరారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా శనగ పంట పండించిన రైతులు ధరలు లేక పంటను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. అప్పులు తీర్చలేక, కొత్త సాగు వేసే ధైర్యం లేక రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం క్వింటా శనగలు రూ.10,000 ధర పలికినా, కొద్ది రోజుల్లోనే రూ.6,000 తగ్గిపోయిందన్నారు. దీని వెనుక కేంద్ర ప్రభుత్వ నిర్ణయమే కారణమని దుయ్యబట్టారు. 30 శాతం వరకు ఉన్న దిగుమతి సుంకాలను కేంద్రం

అఖిలపక్ష రైతు సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకలు

తొలగించడం వలన, ఆస్ట్రేలియా సహా ఇతర దేశాల నుంచి లక్షల టన్నుల శనగలు భారత్ లోకి దిగుమతి అయ్యాయని ఆరో పించారు. దీంతో దేశీయ ఉత్పత్తి అమ్ముడు పోక రైతులు నష్టపోగా, వ్యాపారులు లాభ పడ్డారని పేర్కొన్నారు . రైతుల ప్రయోజనాలను పట్టించుకోకుండా కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం తీవ్ర అన్యాయమని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం కూడా మద్దతు ధర పేరుతో తప్పించుకుంటోందని విమర్శించారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం కనీసం క్వింటా రూ.10,000 ధరకు కొనుగోలు చేస్తేనే రైతులు నష్టపోకుండా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బోనస్ ప్రకటించి, రైతుల వద్ద ఉన్న పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుజ్జూరి జయంతి బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం అవుతున్నాయని మండి పడ్డారు. రైతుల వద్ద ఉన్న పంటను పూర్తిగా కొనుగోలు చేయకపోతే, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో శనగ పంట పండించే గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, మండల కేంద్రాల్లో తహశీల్దార్లకు విజ్ఞాపన పత్రాలు అందజేయాలని తీర్మానించారు. తీర్మానించారు. ఈ సమావేశంలో రైతు సంఘాల నాయకులు దేవరపల్లి సుబ్బారెడ్డి, బి. సుబ్బారావు, మహేష్, టివి.శేషయ్య, సిహెచ్. వాసు, ఆంజనేయులు, లెనిన్ పాల్గొన్నారు.

యూరియా సమస్యను అధికారుల దృష్టికి తేవాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

యూరియా కొనుగోలులో సమస్యలు ఉన్నా, అధిక ధరలకు విక్రయించినా రైతులు ఫిర్యాదులు చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. యూరియా సరఫరాపై వ్యవసాయాధి కారులు ప్రత్యేక దష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు. బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఎరువుల గోదామును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎరువులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎరువుల కోసం వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మార్కెట్

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

యార్డులోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటి వరకు జిల్లాకు ఎంత మేర యూరియా వచ్చింది, రైతు సేవా కేంద్రాలకు, పిఎసిఎస్, డిసిఎం ఎస్‌లకు ఎంత యూరియా పంపించారు, గతేడాది కన్నా ఎక్కువ వచ్చిందా, తక్కువ వచ్చిందా, ఎంత నిల్వ ఉంది, యూరియా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా తదితర వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లాకు వచ్చిన ఎరువులను రైతు సేవా కేంద్రాలకు, పిఎసిఎస్, డిసిఎమ్ఎస్ లకు పంపించడంపై దష్టి సారించాలన్నారు. సిఎం ఎఐడి యాప్ ద్వారా రైతులకు యూరియాను అంద జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్‌డిఒ పి.పిగ్లోరియా, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ,వ్యవసాయ శాఖ ఎడిఇ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పాలన పరుగులు తీసేనా?

పాలనలో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు చేపట్టింది.ఏడాది పాలన ముగిశాక పనితీరు ఎలా ఉందనేదానిపై సమాచారం అన్ని వైపులనుంచి తెప్పించుకున్న కూటమి ప్రభుత్వం వేగంగా లేదని గుర్తించింది. ఆశించినస్థాయిలో ప్రజల్లో సంతృప్తి కూడాలేదని తేలింది. పలు సర్వేలు చేయించారు. అన్నిటా ఒకటే తీరు. ఏదేమైనా రానున్న నాలుగేళ్లలో పట్టుబిగించేందుకు సన్నాహాలు చేపట్టారు. ఇచ్చిన హామీలు అమలుతో పాటు ప్రజల్లో పాలనపై మంచిపేరు తెచ్చేందుకు అవసరమైన చర్యలూ చేపట్టారు.కారణాలేమైనా ఇప్పటి వరకూ పాలనలో అనిశ్చితే ఎక్కువ రోజులు కనిపించింది. పాలనలో నిస్తేజం వీడకపోతే నష్టం జరుగుతుందని భావించారు. జిల్లా అధికారుల పనితీరుపై సమర్థత, సమన్వయంతోపాటు రాజకీయ,ఆర్థిక, సామాజిక కోణాల్లో విశ్లేషణ చేశారు. ప్రజాప్రతినిధుల్లోనూ పెదవి విరుపే కనిపించింది. మార్పు తప్పదని గమనించారు. దీంతో బదిలీలు అనివార్య మయ్యాయి. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలను బదిలీ చేశారు. ఏడాదిలోనే బదిలీలు అనివార్య మయ్యాయి. కారణాలు రాష్ట్ర ప్రభుత్వానికే తెలియాలి.గతంలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కనీసం రెండేళ్లకుపైగా పనిచేసినవాళ్లే ఎక్కువ మంది ఉన్నారు. ఏడాది తర్వాత ఇపుడు ప్రకాశం, బాపట్ల రెండు జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలను బదిలీ చేయడం గమనార్హం. కీలక జట్టు మారిపోయింది.మిగతా కొందరు అధికారులపైనా దృష్టి సారించారు. జేసీల బదిలీలూ ఉంటాయని భావిస్తున్నారు. ఏదేమైనా ఉన్నతాధికారులు మార్పులతో పాలనలో వేగం పెరుగుతుందా?అనేదీ చూడాలి. కొత్త అధికారులు కావడంతో కొంత అటెన్షన్ సహజంగానే ఉంటుంది. ఎందుకంటే ఏడాదిలో కలెక్టర్, ఎస్పి బదిలీ అంటే కొత్తగా వచ్చేవాళ్లకు వాటి ప్రాధాన్యత ఏమిటో బోధపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కొత్త అధికారులకు సహజనంగానే పోస్టింగు వేసే జిల్లాల్లో ఏం చేయాలో దిశానిర్దేశం చేసి పంపుతుంది. ఇపుడూ ఇదే జగినట్లు భావిద్దాం. ఏడాదిలో ఏం జరిగిందనేదాన్ని పక్కనబెడితే కూటమి ఎజండా వాస్తవానికి వేగంగానే లేదు. ఇటీవల వరకూ సూపర్‌సిక్స్ హామీలు అమలు కూడా అరకొరనే ఉన్నందున పాలనపైనా ప్రభావం చూపింది. ప్రభుత్వంపై ఆరంభంలో పెద్దఎత్తున ఆకాంక్షలున్నాయి. భారీ మెజార్టీలతో గెలుపు కూడా ఓ కారణం. ఆశించినంత వేగం లేకపోవడంతో పాటు ఆర్థిక పరిస్థితులను ప్రతిదానికీ కారణాలుగా చూపడం కూడా ప్రజల్లో కూటమి చర్చకు దారి తీసింది. ఏదేమైనా వీటిని అధిగమించేందుకు సర్కారు నడుం బిగించింది.

సిఎస్‌పురంలో సిపిఎం నేతపై అక్కడి ఎస్‌ఐ వ్యవహరించిన తీరు ఆశాఖ పనితీరుకు అద్దం పడు తోంది. ఎస్‌ఐ దుర్భషలాషడం, దురుసు ప్రవర్తన ఆందోళన కలిగిస్తోంది. ఊసావెంకటేశ్వర్లు ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తున్నందుకు ఆయనపై ఎస్‌ఐ ఈ వైకిరికి పాల్పడ్డారు. దీనిపై సిపిఎం నేతృత్వంలో పామూరులో ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. పోలీసులు క్షేత్రస్థాయిలో ఇష్టానుసారంగా వసూళ్ళు చేస్తున్నారు. స్టేషన్లలో పంచాయతీలు జోరుగా నడుస్తున్నాయి. వసూళ్లుతగ్గలేదు. గతానికి ఇప్పటికీ ఏమాత్రం మార్పులేదు. దీన్ని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైఏదో రూపంలో దాడులు చేయడం, కక్షపూరిత చర్యలు చేపట్టడం వంటివి జరుగుతున్నాయి. ఇలాంటి చర్యలు ప్రభుత్వానికే నష్టం. జిల్లా అధికారులు ఇలాంటి వాటిపట్ల ఉదాసీన వైకిరితో ఉండటమే విడ్డూరంగా ఉంది. ఇలాంటి వ్యవహారాలు క్షేత్రస్థాయిలో ఎక్కువగా ఉన్నందునే ప్రజలనుంచి సరైన ఫీడ్‌బ్యాక్ రాష్ట్ర ప్రభుత్వానికి చేరలేదు. ఇదే ఇపుడు బదిలీలకు కారణాలుగా భావిస్తున్నారు.రానున్న కాలంలోనైనా పోలీసు శాఖలో క్షేత్రస్థాయిలో ప్రజలకు జవాబు దారీతనంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే వామపక్షాలపై హుందాగా వ్యవహరించాలే తప్ప కక్షపూరిత చర్యల్లో కాదని గుర్తించాలి.

జిల్లా పరిషత్ సమావేశం ఏకపక్షం గానే సాగింది. అంతా వైసిపి సభ్యుల వేదనలు, ఆక్రందనలతో ముగిసింది.హాజరైన అధికారులు ఏదో సమాధానం చెప్పి వచ్చారు. చట్టప్రకారం వెళ్లాలి కాబట్టే జిల్లా అధికారులు వెళ్లారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు చేస్తాం.. చూస్తాం అంటూ వివరణలు ఇచ్చారు. ఈ సమావేశానికి మంత్రులు గానీ, కూటమి ఎమ్మెల్యేలుగానీ పూర్తిగా దూరంగా ఉన్నారు.గైహాజరూ వ్యూహాత్మకమే.అందరూ అనుకున్నదే. ఇది తప్పా రైటా అనేదాని కంటే ఇక్కడ జడ్పీలో సమస్యలపై చర్చ జరిగినా ఉపయోగం లేకుండా పోయింది. రాజకీయ కోణంలో చూస్తే పార్టీ నిర్ణయం గానే భావించాలి. దాన్నితప్పుపట్టలేం. పంచాయతీరాజ్ చట్టం ప్రకారమైతే సభ్యులు హాజరు తప్పనిసరి. ఏదేమైనా జడ్పీ పాలకపక్షం వైసిపి చేతిలో ఉండగా...అధికారయంత్రాంగం కూటమి ప్రభుత్వం ఆధీనంలో ఉంది. సమన్వయం ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ జనం సమస్యలపై చర్చ సాగినా ప్రభుత్వంపై దాడిగానే కూటమి నేతలు భావిస్తున్నారు. అందుకే సమావేశాన్ని తేలిగ్గా తీసుకున్నారు. దీంతో అక్కడ సమావేశం ప్రాధాన్యత తగ్గిపోయింది. స్థానిక సంస్థల్లో పార్టీల నడుమ వ్యూహప్రతివ్యూహాలే నడుస్తున్నాయి.ఇక ఒంగోలు నగరపాలక సంస్థ సమావేశం కూడా జరిగింది.ఈ సమావేశం దాదాపుగా ఎమ్మెల్యే జనార్దన్ డైరెక్షన్‌లోనే పూర్తిగా నడిచింది. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ హాజరయ్యారు. నగరంలో 60 అంశాలపై తీర్మానాలు చేశారు. కీలకమైన ట్రంకు రోడ్డు కొత్తపట్నం బస్టాండు రోడ్డు విస్తరణతోపాటు ,పలు అభివృద్ధి పనులకు సమావేశంలో ఆమోదం తెలిపారు. మంగమూరు రోడ్డు విస్తరణపైనా,చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న టిట్కో ఇళ్లపైనా, నగరంలో సిటీ బస్సులపై ఎమ్మెల్యే జనార్ధన్ స్పష్టత ఇచ్చారు.